# సంఖ్యా కాండము 31వ అధ్యాయము

## మిద్యానీయులు ఇశ్రాయేలీయులకు చేసిన హింసకు ప్రతి హింస

1 మరియు యెహోవా – మిద్యానీయులు ఇశ్రాయేలీయులకు చేసిన హింసకు ప్రతి హింస చేయుడి. 2 తరువాత నీవు నీ స్వజనుల
యొద్దకు చేర్చబడుదువని మోషేకు సెలవియ్యగా 3 మోషే ప్రజలతో – మీలో కొందరు యుద్ధసన్నద్ధులై మిద్యానీయుల మీదికిపోయి
మిద్యానీయులకు యెహోవా విధించిన ప్రతి దండన చేయునట్లు 4 ఇశ్రాయేలీయుల గోత్రములన్నిటిలోను ప్రతి గోత్రములోనుండి
వేయేసిమందిని ఆ యుద్ధమునకు పంపవలెననెను. 5 అట్లు గోత్రమొక్కంటికి వేయిమంది చొప్పున, ఇశ్రాయేలీయుల సేనలలోనుండి
పన్నెండువేల యుద్ధవీరులు ఏర్పరచబడగా, 6 మోషే వారిని, అనగా ప్రతి గోత్రమునుండి వేయేసిమందిని, యాజకుడగు ఎలియాజరు
కుమారుడైన ఫీనెహాసును పంపెను. అతని చేతిలోని పరిశుద్ధమైన ఉపకరణములను ఊదుటకు బూరలను యుద్ధమునకు పంపెను.

**Numbers 31** : ***War with Midian.*** 31:1 And the LORD spake unto Moses, saying, 31:2 Avenge the children of Israel of the Midianites: afterward shalt thou be gathered unto thy people. 31:3 And Moses spake unto the people, saying, Arm some of yourselves unto the war, and let them go against the Midianites, and avenge the LORD of Midian. 31:4 Of every tribe a thousand, throughout all the tribes of Israel, shall ye send to the war. 31:5 So there were delivered out of the thousands of Israel, a thousand of *every* tribe, twelve thousand armed for war. 31:6 And Moses sent them to the war, a thousand of *every* tribe, them and Phinehas the son of Eleazar the priest, to the war, with the holy instruments, and the trumpets to blow in his hand.

## బిలామును ఖడ్గముతో చంపిరి

7 యెహోవాకు మోసేకు ఆజ్ఞాపించినట్లు వారు మిద్యానీయులతో యుద్ధముచేసి మగువారినందరిని చంపిరి. 8 చంపబడిన
యితరులుగాక మిద్యాను రాజులను, అనగా మిద్యాను అయిదుగురు రాజులైన ఎవీని, రేకెమును, సూరును, హూరును, రేబను చంపిరి.
బెయోరు కుమారుడైన బిలామును ఖడ్గముతో చంపిరి. 9 అప్పుడు ఇశ్రాయేలీయులు మిద్యాను స్త్రీలను వారి చిన్న పిల్లలను చెరపట్టు
కొని, వారి సమస్త పశువులను వారి గొఱ్ఱమేకలన్నిటిని వారికి కలిగినది యావత్తును దోచుకొనిరి. 10 మరియు వారి నివాస పట్టణము
లన్నిటిని వారి కోటలన్నిటిని అగ్నిచేత కాల్చివేసిరి. 11 వారు మనుష్యులనేమి పశువులనేమి సమస్తమైన కొల్లసొమ్మును మిద్యానీయుల
ఆస్తిని యావత్తును తీసికొనిరి. 12 తరువాత వారు మోయాబు మైదానములలో యెరికో యొద్దనున్న యొర్దాను దగ్గర దిగియున్న దండులో
మోషే యొద్దకును యాజకుడైన ఎలియాజరు నొద్దకును ఇశ్రాయేలీయుల సమాజము నొద్దకును చెరపట్టబడినవారిని అపహరణములను
ఆ కొల్ల సొమ్మును తీసికొని రాగా

***Balaam slain.*** 31:7 And they warred against the Midianites, as the LORD commanded Moses; and they slew all the males. 31:8 And they slew the kings of Midian, beside the rest of them that were slain; *namely,* Evi, and Rekem, and Zur, and Hur, and Reba, five kings of Midian: Balaam also the son of Beor they slew with the sword. 31:9 And the children of Israel took *all* the women of Midian captives, and their little ones, and took the spoil of all their cattle, and all their flocks, and all their goods. 31:10 And they burnt all their cities wherein they dwelt, and all their goodly castles, with fire. 31:11 And they took all the spoil, and all the prey, *both* of men and of beasts. 31:12 And they brought the captives, and the prey, and the spoil, unto Moses, and Eleazar the priest, and unto the congregation of the children of Israel, unto the camp at the plains of Moab, which *are* by Jordan *near* Jericho.

## మిద్యానీయులతో యుద్ధముచేసి మగువారినందరిని చంపిరి.

13 మోషేయు యాజకుడైన ఎలియాజరును సమాజ ప్రధానులందరును వారిని ఎదుర్కొనుటకు పాళెములోనుండి వెలుపలికి
వెళ్లిరి. 14 అప్పుడు మోషే యుద్ధసేనలో నుండి వచ్చిన సహస్రాధిపతులును శతాధిపతులునగు సేనానాయకులమీద కోపపడెను.
15 మోషే వారితో – మీరు ఆడువారినందరిని బ్రదుకనిచ్చితిరా? 16 ఇదిగో బిలాము మాటనుబట్టి పెయోరు విషయములో ఇశ్రా
యేలీయులచేత యెహోవామీద తిరుగుబాటు చేయించినవారు వీరు కారా? అందుచేత యెహోవా సమాజములో తెగులు పుట్టియుండెను
గదా. 17 కాబట్టి మీరు పిల్లల్లో ప్రతి మగవానిని పురుషసంయోగము ఎరిగిన ప్రతిస్త్రీని చంపుడి. 18 పురుషసంయోగము ఎరుగని
ప్రతి ఆడుపిల్లను మీ నిమిత్తము బ్రతుకనీయుడి. 19 మీరు ఏడు దినములు పాళెము వెలుపట ఉండవలెను; మీలో నరుని చంపిన
ప్రతివాడును చంపబడిన నరుని ముట్టిన ప్రతివాడును, మీరును మీరు చెరపట్టినవారును మూడవ దినమున ఏడవ దినమున మిమ్మును
మీరే పవిత్రపరచుకొనవలెను. 20 మీరు బట్టలన్నిటిని చర్మవస్తువులన్నిటిని మేక వెండ్రుకల వస్తువులన్నిటిని కొయ్యవస్తువులన్నిటిని
పవిత్రపరచవలెను. 21 అప్పుడు యాజకుడగు ఎలియాజరు యుద్ధమునకు పోయిన సైనికులతో – యెహోవా మోషేకు ఆజ్ఞాపించిన
విధి యేదనగా 22 మీరు బంగారును వెండిని ఇత్తడిని ఇనుమును తగరమును సీసమును అనగా అగ్నిచేత చెడని సమస్త వస్తువులను
మాత్రము అగ్నిలో వేసి తీయవలెను; 23 అప్పుడు అవి పవిత్రమగును. అయితే పాపపరిహార జలముచేతను వాటిని పవిత్రపరచవలెను.

అగ్నిచేత చెడునట్టి ప్రతి వస్తువును నీళ్లలో వేసి తీయవలెను.  24 ఏడవ దినమున మీరు మీ బట్టలు ఉదుకుకొని పవిత్రులైన తరువాత
పాళెములోనికి రావచ్చుననెను. దోపుడుసొమ్ము  పంపకము   25 మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను   26 – నీవును
యాజకుడైన ఎలియాజరును  సమాజము యొక్క పితరుల కుటుంబములలో  ప్రధానులును మనుష్యులలోనేమి, పశువులనేమి, చెరపట్ట
బడిన దోపుడుసొమ్ము  మొత్తమును లెక్కించి రెండుభాగములుగాచేసి 27యుద్ధమునకు పూనుకొని సేనగా బయలుదేరినవారికి సగమును
సర్వసమాజమునకు సగమును పంచిపెట్టవలెను. 28  మరియు సేనగా  బయలుదేరిన  యోధుల  మీద  యెహోవాకు పన్నుకట్టి,  ఆ
మనుష్యులలోను  పశువులలోను  గాడిదలలోను  గొఱ్ఱెమేకలలోను  ఐదువందలకు  ఒకటిచొప్పున  వారి  సగములో  నుండి తీసికొని
29 యెహోవాకు ప్రతిష్ఠార్పణముగా యాజకుడై ఎలియాజరుకు ఇయ్యవలెను. 30 మనుష్యులలోను  పశువులలోను గాడిదలలోను గొఱ్ఱె
మేకలలోను  సమస్త విధముల జంతువులలోను ఏబదింటికి ఒకటి చొప్పున,   ఇశ్రాయేలీయులు సగములోనుండి  తీసికొని యెహోవా
మందిరమును కాపాడు లేవీయులకు ఇయ్యవలెను.  31 యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్లు మోషేయు యూజకుడైన  ఎలియాజరును
చేసిరి. 32 ఆ దోపుడుసొమ్ము, అనగా  ఆ సైనికులు కొల్లబెట్టిన  సొమ్ములో మిగిలినది 33  ఆరులక్షల డెబ్బదియయిదు గొఱ్ఱెమేకలును,
34 డెబ్బది రెండువేల  పశువులును,  అరువది యొకవేయి  గాడిదలును,   35  ముప్పది  రెండువేలమంది పురుషసంయోగమెరుగని
స్త్రీలును, 36 అందులో అరవంతు, అనగా సైన్యముగా పోయినవారి వంతు, గొఱ్ఱెమేకల లెక్కయెంతనగా మూడు లక్షల ముప్పది యేడు
వేల ఐదువందలు.   ఆ గొఱ్ఱెమేకలలో  యెహోవాకు  చెల్లవలసిన  పన్ను ఆర్నూట డెబ్బదియయిదు, ఆ పశువులు ముప్పదియారువేలు.
37 వాటిలో యెహోవా పన్ను డెబ్బదిరెండు 38 ఆ గాడిదలు ముప్పది వేల ఐదువందలు,39 వాటిలో యెహోవా పన్ను అరువదియొకటి.
40 మనుష్యులు  పదియారు వేలమంది. వారిలో  యెహోవా పన్ను ముప్పది ఇద్దరు.  41 యెహోవా మోషేకు  ఆజ్ఞాపించినట్లు మోషే
పన్నును, అనగా యెహోవాకు చెల్లవలసిన ప్రతిష్ఠార్పణమును యాజకుడైన ఎలియాజరునకిచ్చెను.   42 సైనికు యొద్ద మోషే తీసికొని
ఇశ్రాయేలీయుల కిచ్చిన సగమునుండి లేవీయులకిచ్చెను. 43 మూడు లక్షల ముప్పదియేడువేల ఐదువందల గొఱ్ఱెమేకలును 44 ముప్పది
ఆరువేల గోవులును ముప్పదివేల ఐదువందల గాడిదలును     45 పదియారువేలమంది మనుష్యులును సమాజమునకు కలిగిన సగమై
యుండగా,మోషే 46 ఇశ్రాయేలీయులకు వచ్చిన  ఆ సగమునుండి మనుష్యులలోను జంతువులలోను 47 ఏబదింటికి  ఒకటి చొప్పున
తీసి, యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్లు యెహోవా మందిరమును కాపాడు లేవీయులకిచ్చెను. 48 అప్పుడు సేవాసహస్రముల నియామ
కులు,  అనగా   సహస్రాధిపతులును  శతాధిపతులును మోషే యొద్దకు వచ్చి   49  – నీ సేవకులమైన మేము మా  చేతిక్రిందనున్న
యోధులను లెక్కించి మొత్తము  చేసితిమి;  మాలో ఒక్కడైనను  మొత్తమునకు తక్కువ కాలేదు.  50  కాబట్టి యెహోవా  సన్నిధిని మా
నిమిత్తము ప్రాయశ్చిత్తము  కలుగునట్లు  మేము  మాలో ప్రతిమనుష్యునికి  దొరికిన  బంగారు నగలును గొలుసులను కడియములను
ఉంగరములను పోగులను పతకములను యెహోవాకు అర్పణముగా తెచ్చియున్నామని చెప్పగా 51 మోషేయు యాజకుడైన ఎలియాజరు
నగలుగా చేయబడిన ఆ బంగారును వారి యొద్ద తీసికొనిరి.52  సహస్రాధిపతులును శతాధిపతులును ప్రతిష్ఠార్పణముగా యెహోవాకు
అర్పించిన బంగారమంతయు  పదియారు  వేల ఏడువందల  ఏబది తులములు. 53 ఆ సైనికులలో ప్రతివాడును తన మట్టుకు తాను
కొల్లసొమ్ము  తెచ్చుకొనియుండెను.54 అప్పుడు మోషేయు యాజకుడైన ఎలియాజరును సహస్రాధిపతుల యొద్దనుండియు శతాధిపతుల
యొద్ద నుండియు ఆ బంగారును తీసికొని యెహోవా సన్నిధిని ఇశ్రాయేలీయులకు జ్ఞాపకార్థముగా ప్రత్యక్షపు గుడారమున ఉంచిరి.

***Those slain who caused sin.*** 31:13 And Moses, and Eleazar the priest, and all the princes of the congregation, went
forth to meet them without the camp. 31:14 And Moses was wroth with the officers of the host, *with* the captains over thousands,
and captains over hundreds, which came from the battle. 31:15 And Moses said unto them, Have ye saved all the women alive?
31:16 Behold, these caused the children of Israel, through the counsel of Balaam, to commit trespass against the LORD in the
matter of Peor, and there was a plague among the congregation of the LORD. 31:17 Now therefore kill every male among the
little ones, and kill every woman that hath known man by lying with him. 31:18 But all the women children, that have not known
a man by lying with him, keep alive for yourselves. 31:19 And do ye abide without the camp seven days: whosoever hath killed
any person, and whosoever hath touched any slain, purify *both* yourselves and your captives on the third day, and on the seventh
day. 31:20 And purify all *your* raiment, and all that is made of skins, and all work of goats' *hair,* and all things made of wood.
31:21 And Eleazar the priest said unto the men of war which went to the battle, This is the ordinance of the law which the LORD
commanded Moses; 31:22 Only the gold, and the silver, the brass, the iron, the tin, and the lead, 31:23 Every thing that may
abide the fire, ye shall make *it* go through the fire, and it shall be clean: nevertheless it shall be purified with the water of
separation: and all that abideth not the fire ye shall make go through the water. 31:24 And ye shall wash your clothes on the
seventh day, and ye shall be clean, and afterward ye shall come into the camp. 31:25 And the LORD spake unto Moses, saying,
31:26 Take the sum of the prey that was taken, *both* of man and of beast, thou, and Eleazar the priest, and the chief fathers of the
congregation: 31:27 And divide the prey into two parts; between them that took the war upon them, who went out to battle, and
between all the congregation: 31:28 And levy a tribute unto the LORD of the men of war which went out to battle: one soul of
five hundred, *both* of the persons, and of the beeves, and of the asses, and of the sheep: 31:29 Take *it* of their half, and give *it*
unto Eleazar the priest, *for* an heave offering of the LORD. 31:30 And of the children of Israel's half, thou shalt take one portion
of fifty, of the persons, of the beeves, of the asses, and of the flocks, of all manner of beasts, and give them unto the Levites,

which keep the charge of the tabernacle of the LORD. 31:31 And Moses and Eleazar the priest did as the LORD commanded Moses. 31:32 And the booty, *being* the rest of the prey which the men of war had caught, was six hundred thousand and seventy thousand and five thousand sheep, 31:33 And threescore and twelve thousand beeves, 31:34 And threescore and one thousand asses, 31:35 And thirty and two thousand persons in all, of women that had not known man by lying with him. 31:36 And the half, *which was* the portion of them that went out to war, was in number three hundred thousand and seven and thirty thousand and five hundred sheep: 31:37 And the LORD'S tribute of the sheep was six hundred and threescore and fifteen. 31:38 And the beeves *were* thirty and six thousand; of which the LORD'S tribute *was* threescore and twelve. 31:39 And the asses *were* thirty thousand and five hundred; of which the LORD'S tribute *was* threescore and one. 31:40 And the persons *were* sixteen thousand; of which the LORD'S tribute *was* thirty and two persons. 31:41 And Moses gave the tribute, *which was* the LORD'S heave offering, unto Eleazar the priest, as the LORD commanded Moses. 31:42 And of the children of Israel's half, which Moses divided from the men that warred, 31:43 (Now the half *that pertained unto* the congregation was three hundred thousand and thirty thousand *and* seven thousand and five hundred sheep, 31:44 And thirty and six thousand beeves, 31:45 And thirty thousand asses and five hundred, 31:46 And sixteen thousand persons;) 31:47 Even of the children of Israel's half, Moses took one portion of fifty, *both* of man and of beast, and gave them unto the Levites, which kept the charge of the tabernacle of the LORD; as the LORD commanded Moses. 31:48 And the officers which *were* over thousands of the host, the captains of thousands, and captains of hundreds, came near unto Moses: 31:49 And they said unto Moses, Thy servants have taken the sum of the men of war which *are* under our charge, and there lacketh not one man of us. 31:50 We have therefore brought an oblation for the LORD, what every man hath gotten, of jewels of gold, chains, and bracelets, rings, earrings, and tablets, to make an atonement for our souls before the LORD. 31:51 And Moses and Eleazar the priest took the gold of them, *even* all wrought jewels. 31:52 And all the gold of the offering that they offered up to the LORD, of the captains of thousands, and of the captains of hundreds, was sixteen thousand seven hundred and fifty shekels. 31:53 (*For* the men of war had taken spoil, every man for himself.) 31:54 And Moses and Eleazar the priest took the gold of the captains of thousands and of hundreds, and brought it into the tabernacle of the congregation, *for* a memorial for the children of Israel before the LORD.